ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 118 శుక్రవారం 20-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ జట్టు ఎంపికలు..



ఎమ్. లక్ష్మి, ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

దక్షిణ మండల అంతర్-విశ్వవిద్యాలయ టోర్నమెంట్ కోసం జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె ఎన్ టి యూ హె చ్) పురుషుల బ్యాడ్మింటన్ జట్టు ఎంపికలు విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో జరిగాయి.

జె.ఎన్.టి.యూ. హె.చ్ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షణలో ఈ ఎంపికలు జరిగాయి. వివిధ కళాశాలల నుండి 65 మంది క్రీడాకారులు ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఎంపికైన జట్టు, డిసెంబర్ 23 నుండి 28 వరకు కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ మండల అంతర్-విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లోజె.ఎన్.టి.యూ.హె.చ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది.

వి జె ఐ టి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, ఇతర కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు మరియు సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి లక్ష్యాలను ఎంచుకోవాలి

వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని వరంగల్ మండల తహసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. నగరంలోని దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ, ఎఫ్ ఎం ఎం, (వాలంటరీ అసోసియేషన్స్ యాక్షన్ ఫర్ చైల్డ్ రైట్స్) సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి డాక్టర్ పాలడుగుల సురేందర్ అధ్యక్షతన బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఎంచుకొని మార్గాలను సుగుమం చేసుకోవాలని తాత్కాలిక అవసరాల కోసం జీవితాలను ఫణంగా పెట్టవద్దని అన్నారు. బాల కార్మిక, బాల్య వివాహాలు, (పోక్సో 2012 వంటి చట్టాలు)బాండెడ్ లేబర్ అసమానతలు లేకుండా చదువుకునే వయసులో జాగ్రత్త పడాలని సోషల్ మీడియా పట్ల అవసరంలేని లింకులను ఓపెన్ చేయకుండా అవసరం మేరకే ఉపయోగించుకొని తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని భవిష్యత్తు చెక్కదిద్దుకునేందుకు దుర్వసనాలకు లోను కావద్దని అన్నారు.

వరంగల్ ఇంతేజార్‌గంజ్ సబ్ ఇన్స్పెక్టర్ రోహిత్ మాట్లాడుతూ చట్టంలో అనేక మార్పులు వచ్చాయని తెలిసి తెలియని వయసులో ఇబ్బందులు ఎదురైతే చట్టం దృష్టికి తీసుకువచ్చేందుకు 112, 1098 షీ టీం, భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్, లేబర్ డిపార్ట్మెంట్, అనేక స్వచ్ఛంద సంస్థలు బాలల రక్షణ కోసం కృషి చేస్తున్నాయని బాల్యంలో వివాహం చేసుకుంటే భవిష్యత్తు చాలా ఇబ్బందికరంగా మారుతుందని సమస్యలు



తలెత్తితే చట్టం దృష్టికి తీసుకురావాలని తద్వారా న్యాయం పొందవచ్చునని అన్నారు. నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బుర్ర అశోక్ గౌడ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ బాలల హక్కుల కోసం వారి బంగారు భవిష్యత్తు అవమానాలకు, అసమానతలకు గురైనప్పుడు వారిని రక్షించేందుకు బాలల హక్కుల వ్యవస్థలుగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారిని రక్షించి కేర్ అండ్ ప్రొడక్షన్ ఇచ్చేందుకు సమస్య తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా ప్రభుత్వాల సహకారంతో వారిని ఆదుకొని న్యాయం చేసేందుకు ప్రయత్నాలు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవన్ కుమార్ సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు విజయం సాధించిన విద్యార్థులకు మనస్విని,10 నందిని 8, సందీప్ 7 లకు బహుమతులు ముఖ్య అతిథుల చేత అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన నిశాంత్ యాదవ్,ఏకాంబరం, ప్రభాకర్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి "చిత్రలేఖన" పోటీలలో సెయింట్ పీటర్స్ విద్యార్థి ప్రతిభ..

బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్.. డాక్టర్ గోపు మత్యాస్ రెడ్డి, డైరెక్టర్ గోపు సునీత రెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రాష్ట్రస్థాయిలో ఎన్ టి పి సి వారు నిర్వహించిన ఎన్ టి పి సి భవన్ కవాడిగూడ.. బుధవారం నవంబర్ హైదరా బాద్ లో చిత్రలేఖన పోటీలలో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ఓల్డ్ బస్సు డిపో రోడ్డు హనుమకొండ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనపరిచారు.. "సీనియర్స్ "విభాగంలో పి.శాన్విత.. 10వ తరగతి 2000=00 నగదు రూపాయలు మరియు గిఫ్ట్ అంపర్స్ బహుమతులు సాధించినం దుకు పాఠశాల ప్రిన్సిపాల్, డాక్టర్ గోపు. మాథ్యాస్ రెడ్డి, డైరెక్టర్ గోపు.సునితారెడ్డి, విద్యార్థిని శాన్వితను మరియు డ్రాయింగ్ టీచర్ రాపోలు శ్రీనివాస్ ను ఉపాధ్యాయ బృందం కూడా అభినం దించారు.



శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి దారేది?

తక్షణమే అధికారులు స్పందించి దారిని ఏర్పాటు చేయాలి.
బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలోని ఓ సిటీ (ఓ సిటీ) మైదానంలో 50 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి నర్సంపేట్ ప్రధాన రహదారి వైపు నుండి ఉన్న దారిని అభివృద్ధి పేరుతో మూసివేయడం పట్ల భారతీయ జనతా పార్టీ (బిజెపి) వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పురాతన దేవాలయానికి ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజులతో పాటు శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, గురు పౌర్ణమి, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రుల సందర్భంగా నగరం నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అలాంటి ప్రసిద్ధ ఆలయానికి దారి లేకుండా చేయడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ, ఈ దేవాలయాన్ని ప్రతిసారి లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇతర మతస్థుల ప్రార్థనా మందిరాలకు లేని నిబంధనలు కేవలం హిందూ దేవాలయాలకే ఎందుకు విధిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కూడా అధికారులు తక్షణమే స్పందించి, భక్తుల సౌకర్యార్థం దేవాలయానికి దారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని గంటా రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక ప్రతినిధులు, బిజెపి నాయకులు భాగం హరిశంకర్, గడల కుమార్, ఎరుకల రఘునారెడ్డి, మడిపల్లి నాగరాజు, భరత్ వీర్, రవిరామ్, అల్లి అజయ్, సిద్ధోజు శ్రీను మరియు స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి వి మాధవి...



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి గురువారం విద్యార్థులు మత్తు పదార్తలకి దూరంగా ఉండాలని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు నవంబర్ 14 నుండి 27 నవంబర్ 2026 వరకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్మేమ్‌హౌహా2025 కింద దేశవ్యాప్తంగా పక్షం రోజుల ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్ డమ్‌హౌహౌహైస్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మత్తు పదార్థాలు రోజుకో రూపం సంతరించుకుంటున్న ఈనాటి రోజుల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్యం మరియు చట్టపరమైన దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు కూడా తెలియ పర్చవల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కులను రక్షించడం మరియు అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంచడం కోసం హెల్ప్‌లైన్ నంబర్లు 15100హౌహౌన్యాయ సహాయం 1933 మాదకద్రవ్యాల నియంత్రణహౌహౌమరియు 14446హౌహౌపునరావాస హెల్ప్‌లైన్ఉపయోగించుకో వాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ కి దూరంగా ఉంటాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్య రాజారాంహౌహౌబార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డిహౌహౌప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ న్యాయవాదులు పుప్పాల భానుమూర్తిహౌహౌతోగిటి రాజశేఖర్ రాంపల్లి జగన్‌హౌహౌనీరటి రమణహౌహౌకరస్పాండెంట్ ఎన్నమనేని రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం కల్పించాలి : బి.ఎస్.పి

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ పీ. చంద్రయ్య కు వినతి పత్రం అందజేసారు. పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జ్ కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ముల్లకల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, మోడల్ స్కూళ్లలో విద్యసభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న వేలాది మంది విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా నాణ్యతలేని ఆహారం, అపరిశుభ్రమైన వంటశాలలు, సరైన తాగునీటి సౌకర్యాలు లేకపోవడం, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో వసతి గృహాల్లో ఉంటున్నారని, అలాంటి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుండా వారి ఆరోగ్యంతో చెలగాటమాడటం ఎంతమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. కొన్ని వసతి గృహాల్లో పురుగులు ఉన్న అన్నం, కుళ్లిన కూరగాయలు, నాణ్యతలేని ఆహార పదార్థాలతో భోజనం తయారు చేసి విద్యార్థులకు అందిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంచిర్యాల పెద్దపల్లి జిల్లాలకు మంచిర్యాల నుంచి సరఫరా చేస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని బ్రేక్‌ఫాస్ట్ నాణ్యత లోపించడంతో విద్యార్థులు తినలేక పడేస్తున్నారు. దీనిపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ స్పందించి, సంబంధిత కేంద్రాలను తనిఖీ చేసి నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి ప్రభుత్వ గురుకులం, సంక్షేమ వసతి గృహంలో సంబంధిత అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వంటశాలలు, భోజనశాలలు, ఆహార నిల్వ గదుల్లో పరిశుభ్రత పాటించేలా చూడటంతో పాటు సురక్షితమైన తాగునీరు, శుభ్రమైన వంట పాత్రలు, నాణ్యమైన వంట సరుకులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఎప్పటికప్పుడు తనిఖీ చేయించి, నిబంధనలు ఉల్లంఘించే కాంట్రాక్టర్లు, సంబంధిత వార్డెన్లు, అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యం, ఆహార భద్రత, భవిష్యత్తును కాపాడటం కూడా అంతే ముఖ్యమని ముల్లకల్ల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే కేంద్రాలుగా ఉండాలి తప్ప, వారి ఆరోగ్యానికి ముప్పు కలిగించే కేంద్రాలుగా మారకూడదని అన్నారు. కాబట్టి మంచిర్యాల జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన మౌలిక సదుపాయాలు, సురక్షితమైన వాతావరణం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఈసీ మెంబర్ ఎండి మాతిన్ ఖాన్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మందమర్రి మండల అధ్యక్షులు ఎండి రహీం బాబా చింతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చ విద్యాసాగర్ మృతదేహానికి నివాళులు గుండు సుధారాణి

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

తెలంగాణ ఉద్యమకారుడు అచ్చ విద్యాసాగర్ మృతి తీరని లోటని వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యూ ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి అన్నారు.

గురువారం రోజున ఖిలా వరంగల్ తూర్పుకోటలోని వారి నివాస గృహంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ లతో కలిసి గుండు సుధారాణి స్వర్గీయ అచ్చ విద్యాసాగర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అచ్చ విద్యాసాగర్ వరంగల్లో అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారు ఈరోజు మన నుండి దూరమవడం విచారకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు.అచ్చ విద్యాసాగర్ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన



వారిలో మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, పిసిసి సభ్యులు నల్లొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవరాజు శ్రీమాన్, గోరంట్ల రాజు, గుండు పూర్ణచందర్, బాసుపాక సదానందం, డి ఎస్ మూర్తి, కొత్తపెళ్లి శ్రీనివాస్, కూచన ఏకాంబరం, పాలకుర్తి సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కురవి పరమేష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి సోమ లక్ష్మి, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, ప్రియాంక గాంధీ ఆల్ ఇండియా సంఘటన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బిల్లా శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్ ,ఎండీ యాకుబ్ పాషా, చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

కాజిపేట సోమిడి 62వ డివిజన్‌లో.. ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవం..

రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించిన.. పిఎసిఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్.. మాజీ కార్పొరేటర్ జక్కుల





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాజిపేట సోమిడి 62వ డివిజన్ లోని సాయి రామ్ వెంచర్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని (పి ఎ సి ఎస్ చైర్మన్) గంగుల శ్రీనివాస్, 62వ డివిజన్ తాజా మాజీ కార్పొరే టర్ జక్కుల రవీందర్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ,ధాన్యం కొను గోలు కేంద్రం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షి స్తూ,రాబోయే కాలంలో మరింత గా ధాన్యం ఉత్పత్తి చేయాలని రైతు మిత్రులకు అభినందనలు తెలిపారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికా రులకు కృతజ్ఞతలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో మెరుగు రాజయ్య యాదవ్ (పిఎసిఎస్ మాజీ డైరెక్టర్లు) కాయిత రాజ్‌కుమార్ యాదవ్, దోమ లింగ రెడ్డి, బుర్ర బాబు రావు (పిఎసిఎస్ డైరెక్టర్) చల్ల వాసుదేవ రెడ్డి, (మార్కెట్ డైరెక్టర్),గుంటి కుమార్,

దోమ గాల్ రెడ్డి, బుల్లి కొండ వెంకటేష్,మంతుర్తి బొంద్యాలు, పాలడుగుల ఆంజనేయులు,

బోయిని బిక్షపతి, బైరబోయిన రమేష్, కైత రాజు, బోయిని రాజ్ కుమార్, భోల్లికుంట శ్రీనివాస్,మిరియాల కట్టయ్య, , పాశం రాజి రెడ్డి, కుమ్మరి నీలక్క, జై జై రావు,రజియా, పాలడుగుల అనిల్, కాయిత రాజు,మంతుర్తి మహేందర్, బోయిని రాజ కుమార్, బుల్లి కొండ యాదగిరి,రాంకీ, సుధీర్, శేఖర్,ఎం.రాజు, మేకల కుమార్ సకినాల పరుశురాములు, సోమిడి రైతులు వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

అచ్చ విద్యాసాగర్ మృతి ఓరుగల్లు ఉద్యమకారులకు తీరని లోటు..

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే.. దాస్యం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు, అచ్చ విద్యాసాగర్ మృతి తీరని లోటు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాల యంలో వరంగల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన అచ్చ విద్యాసాగర్ కి నివాళి కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి హాజరై అచ్చ విద్యాసాగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అచ్చ విద్యా సాగర్ జోహార్ అంటు నినదించారు. ఈ సందర్భంగా అచ్చ విద్యాసాగర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన వారి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. వారి మృతి ఓరుగల్లుకు తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి ప్రకటిం చారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ మాజీ సభ్యులు దర్శన్ సింగ్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నార్లగిరి రమేష్, మాజీ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, నాయకులు సుంచు కృష్ణ, రామ్మూర్తి, ఎస్ కే మహమూద్, అఫ్జల్, రాజు, జానకి రాములు, ఖలీల్, బుద్దె వెంకన్న,మూటిక రాజు యాదవ్, అభి, రఘు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రంగదామునిపల్లి, లక్ష్మిపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపేల్లి మండలంలోని రంగధామునిపల్లి, లక్ష్మిపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గురువారం రోజు ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర, బోనస్ పొందాలని రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేల్లా అఖిల అనిల్ కుమార్ ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్స్, మంత్రి వేణు రైతులు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయ సుందరీకరణ పనులకు శ్రీకారం..



సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకలగూడెం హనుమాన్ దేవాలయ సుందరీకరణ పనులను రూ.20 లక్షల వ్యయంతో గురువారం మున్సిపల్ చైర్మన్ శ్రీ వోడ్నాల శ్రీనివాస్ , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్, కలిసి ప్రారంభించారు. తదుపరి స్థానిక ఎరుకల గూడెం ప్రజలు చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మరియు పాలక వర్గ సభ్యులను నూకల కమల్, పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్ శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపల్ పరిధిలో దేవాలయాల అభివృద్ధి, సుందరీకరణతో పాటు పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎరుకల గూడెం ప్రజలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లోకి పాలనా పగ్గాలు.. ఉపాధ్యాయులుగా మారిన పదో తరగతి విద్యార్థులు..



మహాదేవపూర్ ప్రత్యక్ష సాక్షి కిషన్

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కాళేశ్వరం ్రావీ ్రాన=×్గ్రానూ పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఒక్కరోజు పాటు ఉపాధ్యాయులు, పాఠశాల ఉన్నతాధికారుల పాత్రలను పోషిస్తూ పాలనా బాధ్యతలను చేపట్టారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధించడం, తోటి విద్యార్థులకు విషయాలను వివరించడం, వారి సందేహాలను నివృత్తి చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ముంగి శ్రీలేఖ, మండల విద్యాధికారిగా (వీజూ) బద్ది భరత్, జిల్లా విద్యాశాఖ అధికారిగా (ణజూ) మాడుగుల వరేణ్య సుమహిత బాధ్యతలు నిర్వహించారు. వివిధ హోదాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటడంతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొనికల రాజేందర్ మాట్లాడుతూ.. విద్య అంటే కేవలం పుస్తకాల్లోని పాఠాలు చదవడం, పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని, బాధ్యతలను గుర్తించడం, నిర్ణయాలు తీసుకోవడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం కూడా విద్యలో అంతర్భాగమని అన్నారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయుల కష్టం, సహనం, క్రమశిక్షణ, అంకితభావం విద్యార్థులకు ప్రత్యక్షంగా అర్థమవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లో ఒదిగిపోయి పాఠాలు బోధించడంతో పాటు పాఠశాల పరిపాలనా వ్యవహారాలను నిర్వహించేందుకు చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా బోధనానుభవంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పరిపాలన, నాయకత్వ బాధ్యతలపై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన లభించింది. ఒక్కరోజు ఉ పాధ్యాయులుగా.. భవిష్యత్తు నాయకులుగా! స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులకు మధుర జ్ఞాపకంగా నిలవడంతో పాటు జీవితంలో బాధ్యతలను స్వీకరించేందుకు స్ఫూర్తినిచ్చింది.

కాజిపేట చౌరస్తాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చిత్రపటానికి.. పాలాభిషేకం

అభివృద్ధి ప్రదాత.. నాయిని రాజేందర్ రెడ్డి.. మాజీ కార్పొరేటర్.. గుంటి కుమారస్వామి





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

కాజీపేట చౌరస్తాలో గురువారం ఉదయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుంటి కుమారస్వామి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో చేపట్టినప్పటి నుంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయం రాజేందర్రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు గత ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కాజీ పేటను అభివృద్ధి విషయంలో ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి కాజీపేట ఆర్ఓబి పెండింగ్ పనులు వేగవంతం చేసిన ఆయనకే దక్కింద న్నారు., 11 కోట్లతో కాజీపేటలో మోడల్ స్కూల్ మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

అన్ని డివిజన్ లలో రెడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టార న్నారు..ఆరోబి సైతం త్వరలో పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నార న్నారు.అదే విధంగా కాజీపేట బస్టాండ్ పనులు కూడా త్వరలో ప్రారంభంలో జరిగేం దుకు ఎమ్మెల్యే కృషి చేస్తు న్నారు అని అన్నారు.ఇదే కాకుండా వైయస్సార్ నగర్ గుడిసే వాసులకు భరోసా ఇచ్చి వారికి న్యాయపరంగా న్యాయం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు..ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాజకీ య ఎదుగుదలను చూసి ఓర్చు కోలేక దాస్యం వినయ్ భాస్కర్ అనవసరమైన ఆరోపణ చేస్తు న్నారని అన్నారు.2019లో వైయస్సార్ నగర్ గుడిసెవాసు లకు అన్యాయం చేసింది గత ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అని అన్నారు.ఇదే విషయంపై ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆర్టిఏ చట్టం కింద అన్ని ఆధారాలుతో సహా ప్రజల ముందు ఉంచారు అన్నారు. గుడిసె వాసులు ప్రతిపక్ష పార్టీల ట్రాప్ లో పడకూడదన్నారు.ఈ కార్యక్రమంలో 62 వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజ నేయులు,సింగిల్ విండో డైరెక్టర్ బుర్ర బాబు, చిరు వ్యాపార సంఘం అధ్యక్షుడు కోళ్ల సర్వర్,కాంగ్రెస్ నాయకులు రంగు సుధీర్,రామ్ కి గౌడ్, బండి రాజేందర్ గౌడ్, కొండ శివ యాదవ్, టీంకు యాదవ్, ఇర్ఫాన్, గ్యాస్ ఉద్దీన్, నూనె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

78వ ఎస్.జి.ఎఫ్ అండర్-14 మరియు అండర్-17 స్కూల్ గేమ్స్‌ను ప్రారంభించిన హన్మకొండ నెట్ బాల్ అసోసి యేషన్ అధ్యక్షులు..విష్ణు వర్ధన్ రెడ్డి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

78వ ఎస్.జి.ఎఫ్ అండర్-14 మరియు అండర్-17 స్కూల్ గేమ్స్ పోటీలను హన్మకొండ నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి హనుమకొండలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థు లలో క్రమ శిక్షణ,జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొంది స్తాయని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న విధ్యార్దుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడ తాయన్నారు.ఈ క్రిడల్లో బాలికలు ఎక్కువమంది పాల్గొనడం సంతోషంగా ఉంద ని అయన అన్నారు.ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని,యువ క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.పోటీల్లో పాల్గొంటు న్న క్రీడాకారులకు శు భాకాం క్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పలువురు క్రీడా ఉపాధ్యా యులు,పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, క్రీడాకారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో గురువారం రోజున భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ గారి 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం డివిజన్ అధ్యక్షుడు ఏలూరు సాంబేశం ఆధ్వర్యంలో అరటిపండ్లు పేదలకు పంచడం జరిగినది ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ ప్రెసిడెంట్ ఎలుగు సాంబేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవునూరి కుమార్ సయ్యద్ బషీర్ బోలుగోడు అనిల్ కుమార్ పోశాల మల్లికార్జున్ విలాసాగర శ్రీనివాస్ మునుకుంట్ల చంద్రమౌళి జింక రమేష్ శంకేసి అనిల్ ఆవు నూరి రవి కర్ర కుమార్ రావుల హరీష్ మరియు డివిజన్ స్థానికులు పెద్దలు రిటైర్మెంట్ ఉద్యోగి పాకాల చంద్ర శేఖర్ రావు వెంకటేశ్వర్లు మహేష్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు



బూడిద గుమ్మడికాయలను అంత తేలిగ్గా

తీసిపారేయకండి..

వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

గుమ్మడికాయల్లో మనకు రెండు రకాల కాయలు అందుబాటులో ఉంటాయన్న విషయం విదితమే. సాధారణ గుమ్మడికాయలను అందరూ తింటారు. కానీ బూడిద గుమ్మడికాయలను మాత్రం కేవలం దిష్టి తీయడానికి లేదా గుమ్మం వద్ద దిష్టి తగలకుండా కట్టేందుకు మాత్రమే ఉపయోగిస్తారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయ కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బూడిద గుమ్మడికాయతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అలాగే దీంతో వంటకాలను కూడా చేసి తినవచ్చు. 100 గ్రాముల బూడిద గుమ్మడికాయను తింటే అందులో 96 శాతం నీరే ఉంటుంది. 17 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 4 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 1 గ్రాము ప్రోటీన్లు ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్లు సి, బి1, బి2, బి3, బి5, బి6లతోపాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం, జింక్, మాంగనీస్ అధికంగా ఉంటాయి.

బరువు తగ్గేందుకు..: బూడిద గుమ్మడికాయల్లో 96 శాతం మేర నీరే ఉంటుంది కనుక ఈ కాయలను తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా శరీరానికి చల్లదనం లభిస్తుంది. శరీరంలో ఉండే వేడి పోతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. దీంతో శరీరం యాక్టివ్‌గా, చురుగ్గా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలతో మనకు చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. పైగా ఫైబర్ ఉంటుంది కనుక దీన్ని తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు బూడిద గుమ్మడికాయను తింటుండాలి. దీంతో బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది.

జీర్ణ వ్యవస్థకు..: బూడిద గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ కాయలను తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ఈ కాయలు సహజసిద్ధమైన ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల శరీరం లేదా జీర్ణాశయంలో అధికంగా ఉండే ఆమ్లాలను బయటకు పంపుతాయి. బూడిద గుమ్మడికాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ కాయలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చూస్తుంది. ఈ కాయలను తింటే అనేక రకాల బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మన శరీరానికి శక్తి నిరంతరం అందేలా చూస్తాయి. దీంతో శరీరం చురుగ్గా ఉంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. తీవ్రమైన అలసట, నీరసం సైతం తగ్గిపోతాయి.

మానసిక ఆరోగ్యానికి..: బూడిద గుమ్మడికాయ మెదడుపై రిలాక్స్ ఫీలింగ్ ను కలగజేస్తుంది. అందువల్ల ఈ కాయలను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ కాయలను తింటే శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు డిటాక్స్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపుతుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ కాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

‘అయ్యో.. పాపం!’



కార్తికేయ నాలుగో తరగతి చదువు తున్నాడు. ఆదివారం కావటంతో ఆలస్యంగా నిద్ర లేచాడు. గమనించిన తల్లి పెరట్లో మొక్కలకు నీళు పట్టమని పురమాయించింది. కార్తికేయ అయిష్టంగా పెరట్లోకి వెళ్లాడు. అక్కడ నీళ్లు వృథాగా పోతున్నాయి. వెంటనే పంపుకు పైపు తగిలించి మొక్కలకు నీళ్లు పట్టసాగాడు. కార్తికేయ నీళ్లతో సరదాగా ఆడుకుంటూ మొక్కలకు నీళ్లు పెడుతున్నాడు. ఇంతలో తన దృష్టి ఒకచోట పడింది. అక్కడ ఓ బుజ్జి వానపాము భూమిలోంచి బయటకు రావటానికి ప్రయత్నిస్తున్నది. కార్తికేయ ఆసక్తిగా దాన్ని గమనించసాగాడు. చివరకు అది విజయం సాధించింది. భూమి మీదకు రాగానే దానికి అంతా కొత్తగా కనిపించింది. మెల్లగా అటూఇ టూ పాకటం ప్రారంభించింది. అలా పాకుతూ చెట్టు కిందకు చేరింది. అక్కడే వున్న చీమలు, బుజ్జి వానపామును గుర్తించాయి. ఆహారం దొరికిందని ఆనందంతో వానపాము దగ్గరకు వచ్చాయి. దానికి ఏమీ అర్థం కాలేదు. చీమలన్నీ మూకుమ్మడిగా వానపాము మీద దాడిచేశాయి. వానపాము బిత్తరపోయింది. బాధతో శరీరాన్ని కదిలి స్తూ తప్పించుకోవాలని చూసింది. కానీ దాని వల్ల కాలేదు. భూమిలోకి వెళ్లాలని చూసింది. కానీ సాధ్యం కాలేదు. చీమలు కుట్టటంతో బాధతో మెలికలు తిరగసాగింది. బుజ్జి వానపాము పరిస్థితి కార్తికేయను కదిలించింది. దానిని రక్షించాలని నిర్ణయించుకున్నాడు. ఇంతలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. తన చేతిలో వున్న నీళ్ల పైపును వానపాము వైపు మళ్లించాడు. అంతే.. నీళ్ల ధాటికి చీమలన్నీ వానపాము వదిలి తలో దిక్కుకు పోయాయి. వానపాము బతుకు జీవుడా అనుకుంటూ భూమి లోపలికి పరుగు తీసింది. దానిని రక్షించానన్న ఆనందంతో కార్తికేయ తన పనిలో నిమగమయ్యాడు.

పొట్టలో అసౌకర్యంగా ఉండి విరేచనాలు అవుతున్నాయా..?

ఈ చిట్కాలను పాటించండి..!



వర్షాకాలంలో సహజంగానే మనకు జీర్ణ సమస్యలు అధికంగా వస్తుంటాయి. ఇందుకు అనేకే కారణాలు ఉంటాయి. ఎక్కువగా కలుషిత ఆహారం తినడం లేదా నీళ్లను తాగడం వల్ల మనకు పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి విరేచనాలు ఎడతెరిపి లేకుండా అవుతూనే ఉంటాయి. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన వంట ఇంట్లో ఉండే పదార్థాలతోనే అత్యంత సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ పదార్థాలను ఉపయోగిస్తే పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోవడమే కాదు విరేచనాలు కూడా ఆగిపోతాయి. అలాగే ఇతర జీర్ణ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

అల్లం..: అల్లంలో యాంటీఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే అసౌకర్యం తగ్గిపోతుంది. అలాగే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అల్లాన్ని తీసుకుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. చిన్న అల్లం ముక్కను 2కప్పుల నీటిలో వేసి ఒక కప్పు నీరు అయ్యేవరకు మరిగించాలి. అనంతరం ఆనీళ్లను వడకట్టి గోరువెచ్చగా ఉండగానే అందులోకాస్త తేనె కలిపి తాగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. అలాగే చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని నేరుగా అలాగే నమిలి తినవచ్చు. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసంసేవిస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకుల్లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ బయటకు వెళ్లిపోతుంది. వికారం తగ్గుతుంది. కొన్ని పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగవచ్చు. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే జీలకర్ర కూడా ఈ సమస్యలకు అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల జీలకర్రను తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గిపోతాయి. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగుతుండాలి. లేదా ఒక గ్లాస్ మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి వేసి కలిపి తాగుతున్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

బేకింగ్ సోడా, నిమ్మరసం..: బేకింగ్ సోడా సహజసిద్ధమైన అంటాసిడ్ మాదిరిగా పనిచేస్తుంది. ఇది జీర్ణాశయంలో అధికంగా ఉత్పత్తి అయ్యే యాసిడ్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, గుండెల్లో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే నిమ్మరసం యాసిడ్ స్వభావాన్ని కలిగి ఉన్నప్పటికీ ఇది పొట్టలోకి చేరితే భిన్నంగా పనిచేస్తుంది. అందువల్ల ఈ రెండింటి మిశ్రమం పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని తొలగిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో అర టీస్పూన్ బేకింగ్ సోడా, సగం నిమ్మ చెక్క రసాన్ని పిండి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని రోజుకు ఒకసారి సేవించాలి. ఇలా చేస్తుంటే పొట్టలో ఏర్పడే అసౌకర్యం నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అజీర్తి తగ్గిపోతుంది. దీని వల్ల విరేచనాల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యితో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలాఏదైనా సరే నెయ్యిలేకుండాతినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడుతున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు. ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

ఐటీపీ అంటే ఏమిటి?



మా బాబుకు ఏడు సంవత్సరాలు. హుషారుగానే ఉంటాడు. కాళ్ల మీద మచ్చలు వస్తే హాస్పిటల్‌కి వెళ్లాం. మా బాబుకు ‘ఇమ్యూన్ థ్రాంబోసైటోపీనిక్ పర్‌ప్యుర’ (ఐటీపీ) ఉందని నిర్ధారించారు. తనకు జ్వరం వంటి సమస్యలేవీ లేవు. బాగానే ఆడుకుంటున్నాడు. అన్ని పనులూ చేస్తున్నాడు. ఈ మచ్చలు బ్లీడింగ్ అని డాక్టర్ చెప్పారు. అదే తగ్గిపోతుందని భరోసా ఇచ్చారు. రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య తక్కువగా ఉంటే డెంగ్యూ వంటి ఇన్‌ఫెక్షన్లు వస్తే ప్రమాదం కదా%౫% ఏం చేయాలి? డాక్టర్‌కు చూపించారు. పరీక్షలు చేయించారు. వ్యాధి నిర్ధారించారు. మీరు చెప్పే లక్షణాల ప్రకారం.. ఆ సమస్య ఐటీపీ అవ్వడానికే ఆస్కారం ఉంది. మీరు కొన్ని వారాలుగా ఉన్న సమస్య అన్నారు. డెంగ్యూ లాంటి ఇన్‌ఫెక్షన్‌లో కూడా రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. జ్వరంతో నీరసపడతారు. క్రమంగా ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. తర్వాత క్రమంగా పెరుగుతాయి. డెంగ్యూలో వేరే రక్త కణాలు కూడా తగ్గుతాయి. అటువంటి లక్షణాలు ఏవీ ఉన్నట్టు మీరు రాయలేదు. కొన్ని వారాలు ఉంది కాబట్టి కంప్లీట్ బ్లడ్ కౌంట్ చూసి.. అందులో ప్లేట్‌లెట్స్ ఎలా ఉన్నాయి? ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాల సంఖ్య ఎలా ఉందో లెక్కిస్తారు. ఇప్పటికే డాక్టర్‌కు చూపించారు. కాబట్టి ఆ అవసరం లేదు. దాదాపు తొంభై శాతం మంది పిల్లల్లో ఐటీపీ దానంతట అదే తగ్గిపోతుంది. ఒక పది శాతం మందిలో ఎక్కువ రోజులపాటు%౫% అంటే దాదాపు ఆరు నెలలు దాటి ఉంటుంది. దీనిని ‘క్రానిక్ ఐటీపీ’ అంటారు. చాలామంది పిల్లలకు వైద్యం అవసరం ఉండదు. ప్లేట్‌లెట్స్ కణాలకు వ్యతిరేకంగా కొన్ని ప్రొటీన్లు మన శరీరంలో తయారవుతాయి. ఆ ప్రొటీన్లు ఏదైనా ఇన్‌ఫెక్షన్ బారినపడినప్పుడు రక్తంలోని ప్లేట్‌లెట్స్‌ని తింటాయి. ఐటీపీ బాధితుల్లో ఉన్న కొద్దిపాటి ప్లేట్‌లెట్స్ బాగానే పనిచేస్తాయి. ఈ సమస్య ఉన్నప్పుడు తక్కువ పరిమాణంలో రక్తస్రావం (పర్‌ప్యుర) అవుతుంది. అంతేతప్ప ఇంకేమీ కాదు. కొన్నిసార్లు చిగుళ్ల నుంచి రక్తస్రావం కావొచ్చు. విరేచనంలో కూడా రక్తం పడొచ్చు. అరుదుగా కొందరిలో అధిక రక్తస్రావం అవుతుంది. ఇది కొంత ప్రమాదకరం. ముక్కులోంచి కూడా బ్లీడింగ్ వస్తుంది. ఇవన్నీ ఐటీపీ సమస్య హెచ్చరికలు. పిల్లలకు ఈ సమస్య ఉంటే బడిలో టీచర్లకు ముందే చెప్పాలి. అకస్మాత్తుగా రక్తస్రావం అయితే చూసుకుంటారు. నొప్పులు నివారించే మందులు వాడకూడదు. అనారోగ్య సమస్యతో డాక్టర్ దగ్గరకు పోయినప్పుడు ఐటీపీ ఉందని ముందుగా చెప్పాలి. ఐటీపీ సమస్య ఆరు నెలలకు పైగా ఉంటే ఎముక మజ్జ (బోన్ మారో) పరీక్ష చేయించాలి. డాక్టర్ చెప్పిన విధంగా చేస్తూ, వైద్యుల సూచనలు పాటిస్తూ ఉండాలి.

అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్న మధు

మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుది అవగాహన లేని అవివేకమని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి మధు ఓర్వలేక పోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఐదో వార్డు కూచిరాజు పల్లెలో శిధిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని స్థానికుల కోరిక మేరకు తొలగించి 40 లక్షలతో కొత్త బిల్డింగ్ నిర్మాణానికి మంత్రి ప్రొసీడింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. అలాగే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఇవేవీ తెలుసుకోకుండా అసత్యపు ఆరోపణలతో ప్రజలను తప్పుతో పట్టించడం సిగ్గుచేటని ఆయన పుట్ట మధుకు హితవు పలికారు. ఎలాంటి పక్షపాతం లేకుండా మంథని టౌన్ కు 220 ఇందిరమ్మ గృహాలు మంత్రి మంజూరు చేయించారని రానున్న 2029 శాసనసభ ఎన్నికల్లో శ్రీధర్ బాబుకు 50 వేల మెజారిటీ రావడం ఖాయమన్నారు. విలాసవంతమైన భవనాలు నిర్మించుకోవడానికి పాఠశాల భవనమును కూర్చున్నారని మధు అనడం ఆయన మూర్ఖత్వం అన్నారు.

జేఎన్టీయూ పాఠశాల రావడం వల్ల డ్రగ్స్ వ్యాప్తి చెందాయని బి ఫార్మసీ వస్తే ఇంకేం అవుతుందో అని మధుమతి స్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం చెందారు. అనంతరం వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి మాట్లాడుతూ తన వార్డు పరిధిలోని పాఠశాల భవనాన్ని అకారణంగా పోలుస్తున్నారని పుట్ట మధు చెప్పడంపై స్థానికుల్లో ఆగ్రహం నెలకొందన్నారు. శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనం వల్ల విద్యార్థులకు ప్రమాదకరంగా మారిందని స్థానికులు జానీ నేతృత్వంలో శ్రీధర్ బాబుకు విన్నవించగా నూతన భవన నిర్మాణానికి 40 లక్షల మంజూరు చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై ఏమాత్రం అవగాహన లేకుండా మధు మాట్లాడుతున్నాడని, ఎస్సీలకు క్షమాపణ చెప్పాకే కూచిరాజు పల్లెలో అడుగు పెట్టాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పెంటరి రాజు, నూకల కమల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా సెల్ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కిరణ్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, టౌన్ అధ్యక్షుడు నాగేల్లి జానీ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తోకల మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ మంథని సురేష్,నాయి బ్రాహ్మణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయిలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమాదేవి, సురేష్ రెడ్డి,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, మాట్లాడుతూ ఇందిరా గాంధీ,దేశ తొలి మహిళా ప్రధాని గా, కేంద్ర మంత్రి గా, పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకురాలు గా, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా స్వర్గీయ దివంగత నేత ఇందిరా గాంధీ భారత దేశ ప్రజలకు అనేక సేవలను అందించారని కాంగ్రెస్ పార్టీ బలోపేతాని కోసం ఎంతగానో కృషి చేయడం జరిగిందని అన్నారు.

బ్యాంకుల జాతీయ కరణచేసి ప్రజలకు లావాదేవీల సదుపాయం కల్పించడం జరిగింది, రాజభరణాల రద్దు చేయడం భూ సంస్కరణ తో భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ ద్వారా భూమిని అందించడం జరిగిందని అన్నారు. గరీబీ హఠావో నినాదంతోటి ఈ దేశంలో ఉన్నటువంటి పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందించడం కోసం వారు ఎంతగానో తోడ్పడడం జరిగిందనీ అన్నారు. మన ప్రియతమ నాయకులు శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు నాయకత్వంలో ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు మరియు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు

మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన చరణ్ మాన్విత..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్పల్లి పట్టణంలో గురువారం పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు గంగుల మురళి శ్రీమతి సంగీత గార్ల కుమారుడు గంగుల సాయి చరణ్ శ్రీమతి మాన్విత అక్షరాల ఇరవై ఐదు వేల ఒక వంద పదహారు రూపాయలు 25,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శ్రీ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలోహౌ ఉపాధ్యక్షులు సంకు ఆనంద్అ న్నం నాగరాజు కోశాధికారి బేతు



భాస్కర్హౌహౌకార్యదర్శి నడికట్ల సత్యనారాయణ సాంస్కృతిక కార్యదర్శి వాసాల నరేష్ మర్రి భాస్కర్ కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు గుంటుక శ్యామ్ మిట్టపల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మంథని ఫోటోగ్రాఫర్‌కు అంతర్జాతీయ గుర్తింపు..





లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్, రవి వర్మ ఫోటో స్టూడియో యజమాని తూర్పాటి సత్యనారాయణకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ఫ్రాన్స్, ఇటలీ, మొనాకో దేశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక రామోగే ఫోటో కాంటెస్ట్ 2026 – ది మ్యాన్ అండ్ ది సీ పోటీలో ఆయన తీసిన బోండా మహిళ తాగుతోంది అనే ఫోటోకు ప్రత్యేక ప్రస్తావన లభించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి వేలాది మంది ఫోటోగ్రాఫర్లు పంపిన ఫోటోలలో సత్యనారాయణ ఫోటో అంతర్జాతీయ జ్యూరీని ఆకట్టుకుంది. సముద్రంతో మనిషికి ఉన్న అనుబంధాన్ని, గిరిజన మహిళ జీవన విధానాన్ని ఆయన తన కెమెరాలో అద్భుతంగా బంధించారని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ అవార్డు ప్రధానోత్సవం డిసెంబర్ 4, 2026న మొనాకోలోని ప్రపంచ ప్రసిద్ధ ఓషనోగ్రాఫిక్ మ్యూజియంలో జరగనుంది. ఈ వేడుకలో అంతర్జాతీయ జ్యూరీ సభ్యులు పాల్గొని విజేతలను సత్కరించనున్నారు. అనంతరం కాక్టెయిల్ పార్టీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తూర్పాటి సత్యనారాయణ మాట్లాడుతూ... మంథని లాంటి చిన్న పట్టణం నుంచి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది తెలంగాణ ఫోటోగ్రాఫర్లందరికీ గర్వకారణమని అన్నారు. మంథని పట్టణ ప్రజలు, ఫోటోగ్రాఫర్లు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు.

మంథని కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో నిర్మాణం జరుగుతున్న కూరగాయల మార్కెట్ పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని కాంట్రాక్టు సంబంధిన సూపర్వైజర్ ను అడిగి తెలుసుకొని, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మంథని పట్టణ ప్రజలకు కూరగాయల వ్యాపారం మరియు తదితర వ్యాపారుల కోసం కొద్దిగా లేట్ అయినా లేటెస్ట్ గా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా లేటెస్ట్ గా అండర్ గ్రౌండ్ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటరి రాజు, కాంట్రాక్టు సంబంధించిన సూపర్వైజర్ మరియు బి కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్ బాబుబి, గౌతమేశ్వర దేవాలయ చైర్మన్ బిగుండా రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

అగ్గిమల గ్రామంలో హర్ ఘర్ జల్ కార్యక్రమం..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామ పంచాయతీ సమావేశంలో హర్ ఘర్ జల్ (ఝతీ +ష్ణుతీ జీుశ్రీ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్ , ఉప సర్పంచ్ తడవేని నరేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.తిరుపతి ,=ఔూాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు సట్ట ఎల్లయ్య,వార్డు సభ్యులు మారం హరీశ్, కంకణాల వెంకయ్య, పంపు ఆపరేటర్ వెంకట్రాజం, మేట్ మల్లెతుల మహేష్,గ్రామ ప్రజలు కొత్త నారాయణ, గోలి శ్రీను,ఎఎఅమీర్ , తోకల లచ్చన్న, కొలగాని రవి పంతులు రంగయ్య గ్రామ



పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

హనుమకొండ డిసిసి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు..

ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రారంభం... తొలి మహిళా ప్రధానమంత్రి. ఉక్కు మహిళ కీర్తిశేషులు.. ఇందిరా గాంధీ..

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. ఇనుగాల వెంకట్రామిరెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ కీ.శే. ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం డిసిసి భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, డీసీసీ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి , ఛైర్మన్, డిసిసి మీడియా ఉ కమ్యూనికేషన్ కమిటీ మార్క విజయ్ కుమార్, పిసిసి అబ్సర్వర్ పులి అనిల్, గ్రేన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులి ప్రియాంక , కమలాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం జాన్సి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,మాజీ ప్రజాప్రతినిధులు,టీపీసీసీ కమిటీ సభ్య లు, డివిజన్ మరియు మండల అధ్యక్షులు,అనుబంధ సంఘా ల అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు. తొలుత హనుమకొండ డీసీసీ కార్యాల యంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి ముఖ్య అతిథులు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పిలువాల 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, పథకానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ,పేదల అభ్యున్న తే లక్ష్యంగా ఇందిరా గాంధీ ఎన్నో విప్లవాత్మక సంస్కర ణలు తీసుకొచ్చారని, నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమ పాలన అందిస్తోందని కొని యాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. కుటుంబ పెద్దను కోల్పోయి ఆపదలో ఉన్న కుటుంబాలకు ఈ బీమా పథకం ఒక కొండంత అండగా నిలుస్తుంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ఫలాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి అని ఆయన పిలుపునిచ్చారు.

ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నివాళులు..



డి సుధాకర్ ప్రత్యక్ష హౌసాక్షి హౌమెట్పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్పల్లి గురువారం ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు భారత మాజీ ప్రధానమంత్రి హౌభారతరత్న హౌఇందిరా గాంధీహౌహౌజయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో ని జువ్వాడి భవన్ లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్హౌహౌకోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్హౌహౌహౌజువ్వాడి నర్సింగ్ రావు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మెట్ పల్లి పట్టణం లోని ఇందిరమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు..

ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూహౌహౌభారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలందించిన ఇందిరా గాంధీహౌహౌధైర్యసాహసాలు నాయకత్వ లక్షణాలు, దేశం పట్ల వారికి ఉన్న నిబద్ధత ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతను కాపాడటంలో వారు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు పేదలు రైతులు కార్మికులుహౌహౌమహిళలు మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీహౌహౌఅనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి వారు కృషి చేశారని తెలిపారు దేశ ఆర్థికహౌహౌసామాజిక అభివృద్ధికి వారు తీసుకున్న నిర్ణయాలు భారతదేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని అన్నారు..

దేశం కోసం వారి జీవితాన్ని అంకితం చేసిన ఇందిరా గాంధీ గారి సేవలు త్యాగాలు భారత ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారుహౌహౌఆమె చూపిన మార్గంలో పయనిస్తూ పేదల సంక్షేమంహౌహౌసామాజిక న్యాయం దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మెట్ పల్లి మున్సిపల్ చేర్మెన్హౌహౌహౌపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు..

పెగడపెల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

ఈరోజు జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి గారు మాట్లాడుతూ, "భారతదేశ ప్రగతికి, దేశ సమగ్రతకు విశేష సేవలు అందించిన మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతిని ఘనంగా నిర్వహించడం మనందరికీ గర్వకారణం. దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఇందిరా గాంధీ గారి ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ గారు మాట్లాడుతూ, "ఇందిరా గాంధీ దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష



కృషి చేశారు. ఆమె ప్రవేశపెట్టిన సంక్షేమ విధానాలు దేశాభివృద్ధికి బాటలు వేశాయి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆమె ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఏఎంసీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com